This Question Paper contains 2 Printed Pages.

**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన – ప్రతిస్పందన** **(15 మార్కులు)**

**1.** క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం వ్రాయండి. **5**

అ) సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందు న్విన్కి వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబులన్విజయమున్జిత్తం బునన్సన్మనో
హర సౌజన్యము గల్గిన స్సురభిమల్లా! నీతివాచస్పతీ!

ఆ) బీదలకన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛసౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతిక్రమింపకు, పరస్పరమైత్రి మెలంగు, మిట్టివౌ
వేదములంచెరుంగుము, వివేకధనంబిదినమ్ముచిత్తమా!

**2.** క్రింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం కాకుండా పూరించి, భావం వ్రాయండి. **5**

అ) దెసలను కొమ్ము లొయ్య ..................................
..................................................................
..................................................................
.................................. బ్రాఁకె సముత్సుకాకృతిన్.

ఆ) మా సర్దారుడు తొందరన్ బడి ..................................
..................................................................
..................................................................
.......................... కనులయందున్ దాల్మి సారింపుమీ!



P.T.O.

**3.** క్రింది గద్యాంశాన్ని చదవండి. **ఐదు** ప్రశ్నలు తయారు చేయండి. **5**

ఈ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని మాత్రమే ఎంచుకున్నది మా పరిమితులరీత్యానే. మరింత ఆర్థిక వెసులుబాటు ఉంటే ఇంతే ప్రాముఖ్యతగల మరో రెండువందల మంది ఈ పుస్తకంలో ఉండేవారు. ఇది మొదటి పుస్తకమే. తరువాత పుస్తకాలలో వాళ్ళూ ఒక క్రమంలో పరిచయమవుతారు. వీరినే ఎందుకు ఎంచుకున్నారనే దానికి అది మా ఎంపిక అనటం కంటే సమాధానం ఏముంటుంది? ఆయా రంగాలలో వాళ్ళు చేసిన కృషి, వాళ్ళు వేసిన ముద్ర మొట్టమొదటిగా ఒక ప్రత్యేక రంగంలో అడుగు పెట్టినపుడు వాళ్ళెదుర్కొన్న సంక్లిష్ట సందర్భాలు, ప్రజలలో వారికున్న స్థానం, వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నాం.

**II. స్వీయరచన** **(20 మార్కులు)**

**అ)** క్రింది ప్రశ్నలకు **నాలుగైదు** వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి. **4×2=8**

**4.** వెన్నెల పాఠ నేపథ్యాన్ని వ్రాయండి.

**5.** యక్షుడి అప్పు పాఠ రచయితను గురించి తెలపండి.

**6.** చిత్రగ్రీవుని గురించి మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఏవి?

**7.** సోన్‌దేవుని మనస్తత్వాన్ని సొంతమాటలలో వ్రాయండి.

**ఆ)** క్రింది వానిలో ప్రతి భాగం నుండి కనీసం **ఒక ప్రశ్నకు** పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **2×6=12**

**8.** నగరగీతం పాఠ సారాంశాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి.

**లేదా**

మాణిక్యవీణ కవితలో కవి ఏయే విషయాలను ప్రస్తావించాడు?

**9.** హిరణ్యకుని వృత్తాంతాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి.

**లేదా**

బూర్గుల వ్యక్తిత్వంలోని మహోన్నత లక్షణాలను వ్రాయండి.

This Question Paper contains 4 Printed Pages.

**01T(B)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

*Write the answers to the questions in this **Part-B** on the Question paper itself and attach it to the answer book of **Part-A**.*

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణం)**

క్రింది వానికి సరైన జవాబును గుర్తించి బ్రాకెట్లలో వ్రాయండి. **10×1=10**

**1.** కొలను కైరవ షండమంతో మనోహరంగా ఉన్నది. [ ]

(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి.)

(అ) కలువల సమూహం

(ఆ) చామంతులు

(ఇ) మల్లెల గుంపు

(ఈ) మందార పూలు

**2.** తోటలను పెంచుకోవడానికి, అడవులను కాపాడుకోవటానికి కావల్సిన జలమును సమకూర్చుకూవాలి. [ ]

(గీత గీసిన పదానికి నానార్థ పదం గుర్తించండి.)

(అ) వనం

(ఆ) చీడ

(ఇ) నీరు

(ఈ) ధనం

3. సాధారణం కానిది ఈ రోజుల్లో ఏమీ లేదు. [ ]

(సమాస పదం గుర్తించుము.)

(అ) ఆసాధారణం

(ఆ) సాధారణం

(ఇ) అసాధారణం

(ఈ) అసధరణం

4. పున్నామ నరకం నుండి రక్షించువాడు [ ]

(వ్యుత్పత్యర్థానికి సరైన పదాన్ని గుర్తించండి.)

(అ) పుత్రుడు

(ఆ) మిత్రుడు

(ఇ) శత్రుడు

(ఈ) భక్తుడు

5. ద్విగు సమాసానికి ఉదాహరణ [ ]

(అ) కాటుక కన్నులు

(ఆ) ఘనకైరవము

(ఇ) పూలదారి

(ఈ) దశదిశలు

6. 'బంధమూడ్చి' పదాన్ని విడదీయండి. [ ]

(అ) బంధం + ఊడ్చి

(ఆ) బంధము + ఊడ్చి

(ఇ) బంధ + ఊడ్చి

(ఈ) బంధము + ఉడ్చి

**7.** 'చంద్రికాంబోధి' పదం ఏ సంధి? [ ]

(అ) సవర్ణ దీర్ఘ సంధి

(ఆ) అత్వ సంధి

(ఇ) యడాగమ సంధి

(ఈ) గుణ సంధి

**8.** 'భాష' పదానికి వికృతి పదం గుర్తించండి. [ ]

(అ) వాస

(ఆ) భాష

(ఇ) బాష

(ఈ) బాస

**9.** 'నీ కరుణాకటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము' [ ]

ఈ వాక్యంలోని అలంకారం గుర్తించండి.

(అ) అంత్యానుప్రాస

(ఆ) ఛేకానుప్రాస

(ఇ) లాటానుప్రాస

(ఈ) వృత్త్యానుప్రాస

**10.** 'భ-ర-న-భ-భ-ర-వ' గణాలు ఏ పద్యపాదానికి చెందినవి? [ ]

(అ) ఉత్పలమాల

(ఆ) చంపకమాల

(ఇ) మత్తేభము

(ఈ) ఆటవెలది

**11.** 'ఆయుస్సూత్రము లీవత్రుంచు కొనెదో? యాద్ధత్రమోర్వన్‌జూమీ.'

ఈ పాదంలో గురులఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో పేర్కొనండి. **2**

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

**12.** అభినుతేందు చంద్రికాంబోధియజలంబు, నీటనిట్టలముగ నిట్టవొడిచె -

ఈ వాక్యంలోని అలంకారం గుర్తించి, లక్షణాలు వ్రాయుము. **2**

..............................................................................................................

..............................................................................................................

**13.** అన్ని జీవులు అన్నం కోసమే ప్రాకులాడుతాయి. కూడు కోసమే కష్టపడతాయి. బువ్వలేకపోతే బ్రతుకు లేనట్లే.

పై వాక్యాల్లోని పర్యాయ పదాలని గుర్తించి వ్రాయండి. **1**

..........................................................................................................